మూడవలైను నిర్మాణ పనులను పరిశీలించిన రైల్వే జీఎం

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక రైల్వేస్టేషన్‌లో మూడవలైను నిర్మాణ పనులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ గురువారం పరిశీలించారు. పని వివరాలను, రైల్వే గ్యాంగ్ మెన్‌లకు అందుతున్న సదుపాయాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం కందుకూరు డివిజన్ ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌కుమార్ జీఎంకు వినతి పత్రం అందించారు. నవజీవన్, జనశతాబ్ది, జమ్ముతావి ఎక్స్‌ప్రెస్‌లను శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరికొన్ని ప్యాసింజర్ రైళ్ళను పొడిగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్లాట్‌ఫాంలపై అదనపు వసతులు ఏర్పాటు చేయాలని, పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలం కేంద్రంలోని 7వ అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ బుద్దుల అశ్రీత జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలింతలకు గర్భవతులకు విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ ముందు భాగం వర్షపు నీటితో నిండి బురద మయంగా మారి ఇబ్బందికరంగా ఉంటుందని, సమస్యను పరిష్కరించాలని అంగన్వాడి కేంద్రం సిబ్బంది ఎమ్మెల్యేను కోరారు. సర్పంచ్ ఆశ్రీత జ్యోతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఎస్టిమేషన్ వేసి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన పంపుతామని, నిధులు మంజూరు కాగానే సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం పట్టణంలో వీధుల వెంబడి, రోడ్లమీద నివసిస్తూ చలికి వణుకుతూ ఇబ్బంది పడుతున్న తరుణంలో గురువారం పట్టణానికి చెందిన పాండురంగారావు కుమార్తె అయిన సాయిరోహిణికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా పట్టణంలోని వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు, టిఫిన్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన పాండురంగారావుకి సాయిరోహిణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాగే నిత్యం దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సమాజ సేవకులు తెలిపారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలంటే 9603580633 నెంబర్‌ని సంప్రదించాలన్నారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో పాండురంగారావు, సాయి రోహిణి, సుస్మిత మరియు శేషగిరిరావు పాల్గొన్నారు.

ఖైదీల విడుదలను స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో సభ్యులు అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా శిక్షకాలం పూర్తి అయినా జరిమానాలు కట్టలేక జైల్లోనే మగ్గుతున్న ఖైదీలుగా ఉన్న వారిని విడుదల చేయమని రాష్ట్రాలకు సూచించామని చెప్పడాన్ని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ శాఖ స్వాగతిస్తుందని స్థానిక ఇస్లాంపేటలోని యంపిజే ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ అన్నారు. గత 17 సంవత్సరాల నుండి ఎంపీజే శిక్షకాలం అనుభవించి జరిమానాలు కట్టలేక జైల్లోనే మగ్గుతున్న ఖైదీలకు కుల, మతాల కతీతంగా డబ్బులు కట్టి వారిని విడుదల చేస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు నవ్యాంధ్రప్రదేశ్లో కొనసాగిస్తూ పోలీస్ జైళ్ల శాఖనుండి ఎన్నో సేవా అవార్డులను ఎంపీజే పొందిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని, వెంటనే అటువంటి ఖైదీలను మానవతా దృక్పథంతో విడుదల చేయాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది. అలాగే అమాయకమైన పౌరులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపా లాంటి అనవసరమైన కేసులలో ఇరుకించి సంవత్సరాలబడి ఖైదీలుగా ఉంచి వారి జీవితాలను నాశనం చేయడాన్ని యంపీజే తీవ్రంగా ఖండిస్తుంది. అటువంటి కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని యంపీజే డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో యంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, పట్టణ అధ్యక్షులు షేక్ అమీర్‌లు పాల్గొన్నారు.

'ఈ-క్రాప్' నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-దొనకొండ: రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీ నారాయణ తెలిపారు. మండలంలోని పోలేపల్లి, రామాపురం రైతు భరోసా కేంద్రాలను సందర్శించి సిబ్బంది నిర్వహించాల్సిన రికార్డులను తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఆర్‌బీకేలను పరిశీలించారు. ఈ క్రాప్ నమోదు వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం వర్తిస్తుందన్నారు. రబీ సీజన్‌లో మండలంలో 2 వేల ఎకరాల్లో మిరప, వరి, బొబ్బర్లు, ఆముదము, పొగాకు సాగు చేసినట్లు తెలిపారు. వీఆర్‌ఓ, సర్వేయరు, వ్యవసాయ సహాయకులు ఖచ్చితంగా రైతు పొలాన్ని సందర్శించి మాత్రమే నమోదు చేయాలని, ఎటువంటి అవకతవకలు జరిగిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

'గడపగడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు బుర్ర, కుందురు

కనిగిరిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిజమైన ప్రజానాయకుడని ఎమ్మెల్యే బుర్రమధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 7 సచివాలయం 11వ వార్డు దేవాంగ నగర్‌లో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ కఫార్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ప్రజలందరూ పూలదండలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. బుర్ర మధుసూదన్ యాదవ్ దేవాంగ్ నగర్‌లోని గడపగడపకు వెళ్లి మహిళలతో పథకాల గురించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న పేద అక్కచెల్లెళ్లకు చేయూత ద్వారా సాధికారత కల్పన, అవినీతికి తావు లేకుండా కులం, మతం, వర్గం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే జగనన్న ప్రభుత్వ సంకల్పం. ఆ సంకల్పమే ధ్యేయంగా మేము గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో తెలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే మార్గంగా ముందుకు వెళున్నామని అన్నారు. 6 నెలలలోపు ప్రతి ఇంటికి కొళాయి ఇప్పించి నీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. మహిళలు డ్రైనేజీ, రోడ్లు వేపించమని కోరగా వెంటనే ఎస్టిమేట్స్ వేసి ఇవ్వాలని అధికారులు ఆదేశించి తొందర్లోనే రోడ్లు వచ్చే విధంగా ఏర్పాటు చేపిస్తానని అన్నారు. షేక్ ముఖరం జి.భాష, ఆలుగోజు మస్తాన్, పీరా హుస్సేన్, ఖలేషా, మౌలాలి, నిర్వహణలో చైర్మన్ అబ్దుల్ గఫూర్, రంగ నాయకులురెడ్డి, వైస్‌చైర్మన్ మాణిక్యరావు, పులి శాంతి, దేవరాజ్, శ్రీరామ్ సతీష్, అరుణోదర్, మీరావలి, పెన్నా ఏడుకొండలు, రహిమాన్, డాక్టర్ రసూల్, భారతి, నాగుర్ బి.దాసరి మురళి, మస్తాన్, బల్లి గౌస్ పీరా, ఖాసిం పీరా,ఎస్టి నాయకులు అంజయ్య, రామనబోయిన శ్రీనివాసులు, నక్క రామకృష్ణ, తిరుపతయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎస్సీ కాలనీలలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చేతిపంపులు పనిచేయడం లేదని సాగర్ నీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని కాలనీలోని పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసు కొచ్చారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కు తుందని గుర్తు చేశారు.

కొనకనమిట్ల సర్పంచి సిగనం లక్ష్మీ తిరుపుతమ్మ, నాయకులు సిగనం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీని వాసులురెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి ఏడుకొండలు, మండల వైకాపా కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి, నాయకులు కామసాని వెంకటేశ్వర్రెడ్డి, ఎక్కంటి తిరుపతిరెడ్డి, పగడాల భూషణం, కళ్ళం దిబ్బారెడ్డి, చిరుగురు కోటేశ్వరరావు, నిశనం కరుణయ్య, మండల స్థాయి అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి

ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర-కనిగిరి : క్రీస్తు మార్గం అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే తెదేపా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉగ్ర మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావడం సంతోషదాయం అని అన్నారు. సేవ చేసేందుకే ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలియజేసారు. ప్రజలకు సేవ చేశాను. చేస్తూనే ఉంటా. మీరు ఆశీర్వదిస్తే ఏసుక్రీస్తు సాక్షిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని కనిగిరిలో ఉగ్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు ఇంత భారీగా తరలిరావడం చూస్తుంటే అధికారంలో ఉన్నామా అనే అనుమానం వస్తుందన్నారు. కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడుతో పోరాడి అయినా అనుకున్నది సాధించే తత్వం ఉగ్రనరసింహారెడ్డికి ఉందన్నారు. నియోజకవర్గం లోని 6 మండలాల నుంచి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా కార్యక్రమంకు హాజరైన ప్రతి ఒక్కరూ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామసుబ్బారెడ్డి మనవడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నపూర్ణల వివాహ రిసెప్షన్ వేడుక బుధవారం రాత్రి తాడేపల్లిలోని సి.యస్.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడుకలో టీటీడీ చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం :

ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి బాల బాలికలకు బైజుస్ ట్యాబ్‌లను మంత్రి ఆదిమూలపు సురేష్, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పంపిణీ చేశారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడని అన్నారు. పొరుగు రాష్ట్రాలు కూడా ఏపీ వైపు చూసేలా విద్యా పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. సీఎం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, త్రిపురాంతకం ఎంపీపీ సుబ్బారెడ్డి, యర్రగొండపాలెం ఎంఇఓ పి ఆంజనేయులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిర్లం చెర్ల బాల మురళిక్రిష్ణ, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎస్‌కె ఇస్మాయిల్, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరి కుమార్‌లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, నాయకులు యమ్ ఉత్తమ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఊరచెరువు నీటి సరఫరాకు చర్యలు

విశాలాంధ్ర-అద్దంకి : ఉత్తర అద్దంకిలో దాదాపు వంద ఎకరాల్లో విస్తరించి ఉన్న ఊరచెరువుకు ఎన్ఎస్పీ కాలువ నుంచి సాగర్ జలాలను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు అద్దంకి మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు బాచిన చెంచు గరటయ్య తెలిపారు.గురువారం ఆయన ఊరచెరువుకు నీరు సరఫరా జరిగే ఎన్ఎస్పీ కాలువ నుంచి వచ్చే వాగును పరిశీలించారు. ఎన్ఎస్పీ కాలువ రేణింగవరం రోడ్డు నుండి కలవకూరు రోడ్డు వరకు కాలువ కట్టపై ఉన్న చిల్లచెట్లను తొలగించి గ్రావెల్ రోడ్డును నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు గరటయ్య సూచించారు. కార్యక్రమంలో గరటయ్య వెంట తహశీల్దార్ సుబ్బారెడ్డి,మున్సిపల్ కమీషనర్ రవికుమార్,పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల వైసీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్,మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,మున్సిపల్ కౌన్సిలర్‌లు కొత్తగోర్ల వెంకటసుబ్బారావు,యేజెండ్ల నాగరాజు, గుంజి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మినీ క్రిస్మస్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యు.పుల్లారావు ఆధ్వర్యంలో గురువారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి రెవెన్యూ డివిజన్ ఆఫీస్ డిఏఓ కావేటి వెంకటేశ్వర్లు, సిఎస్పురం తహసిల్దార్ బాల కిషోర్, హనుమంతునిపాడు తహసిల్దార్ కిషోర్, ఆర్ఐ రాజమోహన్‌రెడ్డి, వెలిగండ్ల ఆర్ఐ రమేష్, ఏఎస్ఓ రమణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ఇటువంటి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తహసిల్దార్ పుల్లారావు అన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మరియు కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామం నందు గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షుడు గట్లా కృష్ణారెడ్డి అధ్యక్షతన ఇదేం ఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. అలానే రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అలానే వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పెంచిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరెడ్డి, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, కోటపాటి శేషయ్య,చీకటి వెంకట సుబ్బయ్య, చావలి వెంకటేశ్వర్లు, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, కూడలి రోశయ్య, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గట్లా వెంకటేశ్వరరెడ్డి, శ్యామల జయ రామిరెడ్డి, గూడూరి జయరావు, ఏసు, గూడూరి సామెల్, ఏబు, గూడూరి రాజారావు, కొండయ్య, అంకయ్య, నవీన్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు ప్రేమను చూపటమే నిజమైన క్రిస్మస్

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : లోకానికి ఏసుక్రీస్తు చూపిన ప్రేమను మనము కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పెద్దదోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు హెూరేబ్ చర్చి ప్రక్క గ్రౌండ్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్యాండిల్ సర్వీస్‌తో ఆరాధన కార్య క్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అని ఆయన బోధించినప్రేమ, దయ, క్షమాగుణము ప్రతి ఒక్కరి జీవితాలకు అనుసరణీయము, ఆచరణీయమన్నారు. హైదరాబాదుకు చెందిన దైవజనులు పాస్టర్ సైలస్ పార్కర్ మాట్లాడుతూ ఆకాశములోని నక్షత్రంవెలుగులతో ఏసుక్రీస్తు మార్గాన్ని ఎలా చూపిందో ఆయన నక్షత్రంలాగా మనజీవితాలు వెలుగులతో నిండాలని ప్రబోధించారు. ఈ వేడుకలలో తెదేపా నాయకులు రావి క్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, బట్టు సుధాకర్‌రెడ్డి, జడి లక్ష్మయ్య, దొడ్డా శేషాద్రి, షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, పఠాన్ ల్యాబ్ ఖాన్, చాట్లఏసులు, కటకల దానం, ఎలకపాటి. చెంచయ్య, పలువురు నాయకులు సువార్తికులు డిపి యేసయ్య, చిలక ఇజ్రాయిల్, బొప్పూరి ప్రభుదాస్, తంగిరాల యాకోబు, దర్శనం యోహాను, దొండపాటి యేసయ్య, దర్శనం యోబు, గౌతం ఎల్లయ్య, బరిగల దేవయ్య, ఎలకపాటి ఇమ్మానియేల్, శాంతి వర్ధన్, పలువురు పాస్టర్లు ఇవాంజలిస్టులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలే సమాజానికి మార్గదర్శకాలు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ, జడ్పీటీసీ

విశాలాంధ్ర-తాళ్లూరు : క్రీస్తు బోధనలే ప్రపంచ సమాజానికి మార్గదర్శకాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పిటిసి మారం వెంకటరెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఐసిడిఎస్ కార్యాలయము నందు గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ ఫాస్టర్ రెవరెండ్ దాసరి ఆశీర్వాదం క్రీస్తు బోధనలను గురించి, మానవ మనుగడకు క్రీస్తు సూచించిన మార్గాలను బోధించారు. తదుపరి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి తదితరులు మాట్లాడుతూ శాంతి, సహనం, సన్మార్గాన్ని కలిగి ఉన్నట్లయితే మనుషులు పుణ్యాత్ములుగా మిగులుతారని తెలిపారు. అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. భారీ క్రిస్మస్ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మాజీ దర్శి ఏఎంసీ చైర్మన్ ఎదమ కంటి వేణుగోపాల్ రెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ ,మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, తాళ్లూరు-2 ఎంపీటీసీ వై ప్రభుదాసు, బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక ఎస్సై బి.నరసింహారావు, మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు, మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి ప్రసన్న కుమార్, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వికలాంగుల హక్కుల చట్టం 2016 ను పటిష్టంగా అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో 2016 వికలాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాదం పుస్తకాలను మంత్రి ఆదిమూలపు సురేష్, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగులను వైకల్యం పేరుతో దూషించినా, వారిని అవమానించినా, వారిపై దాడులు చేసినా, వికలాంగుల సహాయ పరికరాన్ని ధ్వంసం చేసినా వికలాంగుల చట్టం 2016 అనుసరించి సెక్షన్ 92 ప్రకారం 6నెలల నుంచి 5సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వికలాంగులపై దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ నాయకులు చేదూరి సుధాకర్, పి.పెద్ద పాలంకయ్య, కె. కిషోర్‌లు పాల్గొన్నారు.

పార్టీ క్యాడర్‌కు ఎమ్మెల్యే కేపీ ఆదేశాలు

విశాలాంధ్ర-మార్కాపురం :

పట్టణానికి చెందిన వైసీపీ క్యాడర్‌తో ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కొక్క సచివాలయం పరిధిలో పార్టీకి చెందిన ముగ్గురు కార్యకర్తల పేర్లను ఎంపిక చేయాలని నాయకులకు సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు విస్తృతంగా వివరించి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సేట్టి నాగేశ్వరరావు, చాటకొండ చంద్ర, దూదేకుల ప్రసాద్, కో అప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదర్సా విద్యార్థులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్థానిక బిలాల్ నగర్ నందు గల మదర్సా విద్యార్థిని విద్యార్థులకు ఆట వస్తువుల కొరకు గురువారం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ఎస్కే సర్దార్ బాష ఆర్థిక సాయం అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ చేతుల మీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కర్నూల్ రోడ్డు షాపు ఓనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వారు మధరసా పిల్లల ఆట వస్తువులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఇక్కడి విద్యార్థులు కష్టపడి బాగా చదువుకొని ఉన్నత భవిష్యత్తుకి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉర్దూ ఉపసంచాలకులు ఎస్కే హబీబుల్లా, ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ, జడ శ్రీనివాసరావు, మదరస దీనియ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, మదరస దీనియ మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

వరదనీటిలో నడవలేక అవస్థలు

విశాలాంధ్ర-రాచర్ల : గ్రామానికి వెళ్లాల్సిన ప్రజలు రహదారిలో కొద్దిపాటి వర్షానికి నీటితో నిండిపోవడంతోటి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని రీడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు అన్నోజిరావు తెలియజేశారు. రాచర్ల మండలం సంగపేటకు వెళ్లాలంటే రైల్వే బ్రిడ్జి క్రింద వెళ్లాల్సి ఉంటుంది అండర్ బ్రిడ్జి కింద చిన్నపాటి వర్షం వచ్చినా పది రోజులకు పైగా వర్షం నీరు నిలబడి మురికిగా మారుతుందన్నారు. అలాగే చిన్న పిల్లలు ఆవులు మేకలు గొర్రెలు ముసలివారు నీళ్లలో దాటుకోవాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జి కింద నీళ్లు వెళ్లిపోయే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అయ్యప్ప భక్తుల ఇరుముడి పూజల్లో ఎంపీపీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షల అనంతరం అయ్యప్ప భక్తుల ఇరుముడి ధరించి శబరి యాత్రకు గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో ముండ్లమూరు మండల ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. గురుస్వాములైన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రెటరీ బచ్చు ఏడుకొండలు, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ముండ్లమూరు మండల సెక్రెటరీ దేవరకొండ బాలకృష్ణ, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ముండ్లమూరు మండల జాయింట్ సెక్రెటరీ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైలడుగు కృష్ణ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా రిటైర్డ్ అటెండర్ పొట్లూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ పొట్లూరి శ్రీనివాసరావు, వారి సతీమణి ఏఎన్ఎం వాణిల సహకారంతో ముండ్లమూరు బస్టాండ్ వద్ద గల ఎస్టీ కాలనీవాసులైన పేద మహిళలకు 20వేల రూపాయలు విలువ గల చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, శ్రీ షిరిడి సాయి గానగ మందిరం చైర్మన్ గుమ్మడిల్లి వెంకటరావు హాజరైనారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం సంపాదించే దాంట్లో ఎంతో కొంత పేదవారికి సహాయం చేయడం మంచిది అన్నారు.

గణితంతో తార్కిక జ్ఞానం

విశాలాంధ్ర-చీరాల : గణిత శాస్త్రం నేర్చుకోవడం ద్వారా తార్కిక ఆలోచనలు పెరిగి మిగిలిన విషయాలు కూడా సులభంగా అర్థం చేసుకోవచ్చని ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సాల్మన్ పేర్కొన్నారు. గురువారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకొని పేరాల ఆంధ్రరత్న హైస్కూల్లో గణిత క్లబ్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం గణితం యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు తెలియజేశారు. గణిత ఉపాధ్యాయులు సిహెచ్ వెలుగొండారెడ్డి, మంత్రి కృష్ణ మోహన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి బహుమతులు అందజేశారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి,కె రాజేంద్ర ప్రసాద్,వై గాంధీ పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు : సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26న ఘనంగా నిర్వహించాలని సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో గురువారం సీపీఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివిఆర్ చౌదరి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సిపిఐ భారత స్వతంత్రానికి పూర్వమే ఏర్పడిన రాజకీయ పార్టీ అన్నారు. భారత స్వాతంత్రో ద్యమ కాలంలో పలు ఉద్యమాలలో కీలక పాత్ర సిపిఐ పోషించిందన్నారు. బ్రిటిష్ వలస పాలన, జమీందారీ, జాగిర్దారి విధానాలకు వ్యతిరేకంగా సంస్థానాల విలీనానికి, రాజ భరణాల రద్దుకు, బ్యాంకుల జాతీయకరణకు, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు సాగించిన పార్టీ సిపిఐ అన్నారు. దున్నేవాడికి భూమి దక్కాలని నినాదంతో అనేక భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన పార్టీ సిపిఐ అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ వర్గాల పాలిట ప్రభంజనమై నిలిచిందన్నారు. వ్యవసాయక భారతావనిలో అన్నదాతలకు అండగా నిలిచిందన్నారు. నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రజలలో చైతన్యం నింపింది అన్నారు. సాంస్కృతిక పునరుజీవనానికి నాంది పలికిందన్నారు. విద్యార్థి, యువజన, మహిళా ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధానిగా ఉండాలని నినాదంతో నేటికీ అనే ఉద్యమాలను పార్టీ కొనసాగిస్తుందన్నారు. అనేక పోరాటాలకు నిలయమైన సిపిఐ 98వ వార్షికోత్సవం ఈ నెల 26న నిర్వహించు కుంటుందన్నారు. దేశంలో, రాష్ట్రంలోనే కాకుండా, ఒంగోలు నగర పరిధిలోని అన్ని ప్రాంతాలలో 26వ తేదీన జెండాలు ఆవిష్కరించి సభలు సమావేశాలు నిర్వహించాలని చౌదరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఒంగోలు నగర సమితి నాయకులు ఎస్‌డి సర్దార్, కల్లూరి లక్ష్మయ్య, ఇస్తర్ల నరసింహం తదితరులు పాల్గొన్నారు.

రైతులు 'ఈ-పంట' నమోదు చేసుకోవాలి

శనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రబీ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈ- పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ అన్నారు. గురువారం మండలంలోని పిటికాయగుళ్ళ, జేసీఅగ్రహారం గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్, రైతుభరోసా, సున్నా వడ్డీ రాయితీ, మద్దతు ధర - కొనుగోలు కేంద్రాలు తదితర పథకాలు వర్తించాలంటే రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించి, తాము సాగు చేసిన పంటల వివరాలు, రైతుల వివరాలు అందించి, వెంటనే పంట నమోదు చేయించు కోవాలని సూచించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో ఎన్ గణేష్, వీఏఏలు కొండారెడ్డి, బాలీశ్వరయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కెవిఎస్ఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకొని ఆడుతూ, పాడుతూ సులభతరంగా గణితం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గణితం జీవితంలో ఒక భాగం అని పేర్కొన్నారు. శ్రీనివాస్ రామానుజన్ గొప్పతనాన్ని గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కంభం : మండలంలోని స్థానిక ఎంఎస్ఎన్ కందులాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఆర్పీలు బాబురావు, రవీంద్రనాయక్, మురళీమోహన్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎల్లప్పుడూ ప్రేమను, కరుణను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. ఏసుక్రీస్తు ఘనతను ప్రాశస్త్యాన్ని అభివర్ణిస్తూ క్రీస్తుశకము క్రీస్తు పూర్వముగా కాలాన్ని విభజించడం ఏసుక్రీస్తు గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. సిఆర్పీ బాబురావు మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరికి ఆదర్శప్రాయుడనీ ఆయన మార్గం అనుసరణీయమని అన్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి విద్యార్థులందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు బాబురావు, రవీంద్ర నాయక్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి మాఫియా కనిపించటం లేదా?

పుట్లూరు కొండారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకర్గంలో అధికారపార్టీ నాయకుల అవినీతి రోజురోజుకీ పెచ్చరిల్లుతుందని దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పుట్లూరు కొండారెడ్డి హెచ్చరించారు. భూ అక్రమాలు వాగు పోరంబోకులు మట్టి మాఫియా ఇసుక మాఫియా విచ్చలవిడిగా జరుగుతుంటే అధికారులకి కనిపించ ట్లేదా అని అన్నారు. దర్శి పొదిలి రోడ్డు 932 సర్వే నెంబరులో వాగును ఎమ్మెల్యే అనుచరులు 1.32 సెంట్ల భూమిని ఆక్రమించి ఇండ్ల స్థలాలు కొరకు ప్లాట్ల వేసి అమ్మచూపినా అధికారులు పట్టించుకోకపోవడంతో స్థలంలో ఎమ్మెల్యే అనుచరులు చేసిన ఆక్రమణలో ఎమ్మెల్యే కూడా భాగస్వామి అని ఆరోపించారు. ఎమ్మెల్యే పాత్ర లేకపోతే రెవెన్యూ అధికారులు చేత ఆస్థలాలపై ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టించాలని కొండారెడ్డి డిమాండ్ చేశారు. కురిచేడు రోడ్డు డి.వి.ఎస్ కాలేజ్ పక్కన నాలుగు ఎకరాల డి.కే భూములను ఎమ్మెల్యే అనుచరులు అక్రమాలలో జరిగే ఇళ్ల స్థలాలు అనధికార లేఅవుట్ వేసి లక్షలు ఆర్జిస్తున్నారు అన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అవినీతి ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాటం రమణారెడ్డి మండల అధ్యక్షులు యద్దనపూడి చిన్నకోటయ్య పాల్గొన్నారు.

క్రీస్తుమార్గంలో నడవాలి

విశాలాంధ్ర-చీరాల : తోటి వారితో స్నేహపూర్వకంగా ఉంటూ, పేదలకు చేతనైన సహాయ సహకారాలు అందించాలని, కరుణామయుడు ఏసుప్రభు చూపిన మార్గంలో నడుస్తూ, ప్రేమని అందరికీ పంచాలని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో పదో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కట్ చేసి, హాస్పిటల్ సిబ్బందికి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విక్టర్ మోజేష్, జనరల్,ఫీవర్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్‌రెడ్డి, డాక్టర్ తాడివలస కుమార్,జీ వెంకట నారాయణ, డాక్టర్ నరేష్, తాడివలస సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేలప్రోలు సేవా ట్రస్ట్ వితరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ వారు గురువారం మూడు సేవా కార్యక్రమాల ద్వారా వితరణ అందించి పెద్ద మనసు చాటుకున్నారు. తొలుత శివం ఫౌండేషన్‌కి చెందిన నిత్య అన్నదానం ద్వారా పోతిని సాయి వినయ్ జన్మదినం సందర్భంగా లాయర్ పేట సాయిబాబా మందిరం వద్ద అనాథల మధ్య కేక్ కట్ చేసి 200 మందికి పైగా యాచుకులకు విందు భోజనంతో కడుపు నింపారు. అనంతరం రెండో సేవగా గంటపాలెంలోని శాంతినికేతన్ అంథుల పాఠశాలకు నెలరోజులకు సరిపోవు నిత్యావసర వస్తువులతో పాటు అంద విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం 3 వ సేవగా ఒంగోలు బలరాం కాలనీలోని ఉషోదయ వృద్ధుల ఆశ్రమం నందు బియ్యం,నూనె, కందిపప్పు తదితర నిత్యవసర వస్తువులను ఆశ్రమ నిర్వాహకాలు కోటమ్మకు అందజేశారు. ట్రస్టు నిర్వాహకులు మంచినేని మాధవి మాట్లాడుతూ సేవా ట్రస్ట్ ద్వారా చాలా ఏళ్ళుగా లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నిస్సహాయులైన పేదలు తమను సంప్రదిస్తే అండగా ఉండేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. శ్రీమతి పోతిని సరిత.శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, శ్రీదేవి,చౌదరి పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలో గల హరిజనవాడకు చెందిన ఇల్లూరి అంకయ్య (55) గుండె పోటుతో మృతి చెందారు. ఇతను పాలకవీడు సచివాలయంలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇతను అదే పంచాయితీ చెందిన సర్పంచి ఈ చిరు ఉద్యోగిని అనివార్య కారణాల వల్ల తొలగించడంతో ఆందోళనకు గురై గురువారం ఉదయం 8 గంటలకు గుండె పోటురావడంతో గిద్దలూరు వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగులూరు క్రికెట్ టీంకి కీర్తిశేషులు యెలిక వెంకటేశ్వర్లు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు జ్ఞాపకార్థం వారి కుమారులు యెలిక రంజిత్, రమణయ్యలు 13 మంది క్రీడాకారులకు దుస్తులను గురువారం అందజేశారు. మా తండ్రి జ్ఞాపకార్థం స్వచ్ఛంద కార్యక్రమాలు సేవ దృక్పథంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. అనేక సేవా కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య ప్రభుత్వ లక్ష్యం

శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏ.పి శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్ల పంపిణీని కృష్ణచైతన్య గురువారం ప్రారంభించారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ ఉన్నత వర్గాలకే పరిమితమైన ఇంగ్లీష్ మీడియం చదువును ప్రతి పేద విద్యార్థికి అందించడమే ప్రభుత్వ కర్తవ్యమని తెలిపారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న ట్యాబుల్లో తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు దాదాపు 8భాషల్లో పాఠ్యాంశాలు ఉంటాయన్నారు. పిల్లలకు సులువుగా పాఠాలు అర్థమయ్యేలా ట్యాబ్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే ఒక్కో ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్ విలువ రూ.32వేలుగా తెలిపారు. ఇంటర్నెట్ అవసరం లేకుండానే పాఠ్యాంశాలను విద్యార్థులు చూడొచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వీరరాఘవరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పేరం సుధాకరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను మండలములోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ముందుగా విద్యార్థుల ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ గణితమే సర్వసరంగా ఉండేది, రామానుజన్ 13 వ ఏటనుంచే గణితంలో అత్యంత ప్రతిభతో అనేక సమస్యలు పరిష్కరించారన్నారు. గణితంలో నిత్యం చిత్రవిచిత్రమైన అంశాలను ఆవిష్కరించారు. విద్యార్థులు రామానుజన్ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, నరేష్ బాబు, నాగేశ్వరరావు, అరుణ, కోటిరెడ్డి, సునీత, ప్రసన్న, సుజాత, గోపి, సునాద్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు ఆచరించాలి

విశాలాంధ్ర-పర్చూరు: రైతులు పంటలలో యాజమాన్య పద్ధతులు ఆచరించాలని జిల్లా ఆత్మ పీడీ, జిల్లా వనరుల కేంద్ర సమన్వయకర్త కె.అన్నపూర్ణ తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం పంటల సాగుపై పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాలలోని రైతులకు అవగాహన నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ పంటలలో విచక్షణా రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడటం వలన ఖర్చు పెరిగి పంటల దిగుబడి తుగ్గుతుందని, కావున సేంద్రీయ జీవన ఎరువులను, పచ్చిరొట్టె పైరుల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త విజయ నిర్మల, ఒంగోలు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ పంటలలో ఆశించే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను సోదోహరణంగా తెలిపారు. ఏడీఏ నాగభైరు మోహనరావు మాట్లాడుతూ పంట నమోదు, పంటల భీమా సౌకర్యము, కౌలు రైతుల కార్డులు, సున్న వడ్డీ, పంట రుణాలుపై అవగాహన కలిగించారు.

దిగుబడి దశలో కోతలు- పంటల నష్ట నివారణపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో పంటల దిగుబడి దశలో మరియు కోతల తర్వాత వచ్చే నష్టాల అంచన మరియు నివారణ చర్యల గురించి, దీనిపై రాష్ట్రాలు, ప్రాతాల భిన్న ఆధ్యయనాల సమాచారం గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి ప్రహ్లాద్ సింగ్ పాటెల్ సమాధానమిస్తూ దేశంలో పండే ప్రధాన వ్యవసాయ పంటలు, సరుకులయిన - ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, పండ్లు, కూరగాయలు, తోటల పంటలు, సుగంధద్రవ్యాలు, పాలు, సముద్ర చేపలు, భూమి మీద చేపలు, మాంసం, కోళ్ళు మరియు గుడ్లు - దిగుబడి దశలోను మరియు కోతల తర్వాత వచ్చే నష్టాల నివారణకు మరియు పంట ఆదాయం పెంపుకు ప్రభుత్వం అనేక ప్రాథమిక సర్వేలు నిర్వహించి నిర్దిష్టమైన మౌలిక పద్దతులను ప్రవేశపెట్టినదని - అందులో కంప్యూటర్లు, ఔషధాలు వాడకానికి విమానాల వినియోగం తదితర అనేక పద్దతులను అమలుజరుపుచున్నని తెలిపారు. పంటల నష్టాలకు సంబందించిన సాంకేతిక విధానాల పరిశోధనకు ఐకార్ చిప్ హెట్, నాబ్ కాన్స్ సంస్థలు విదార్థులకు శిక్షణ ఇస్తాయని తెలిపారు. పంటల నష్టాల ఆధ్యయనానికి కేంద్ర మంత్రిత్వ శాఖ వారు పరిణామాత్మక పంట మరియు ప్రధాన పంటల నష్ట నివారణ అంచనాకు "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ" సంస్థకు మరియు పంట నష్టాన్ని నిర్ణయించే ఆధ్యయానానికి "నాబార్డ్ కన్ సల్ టేన్సీ సర్వీసు ప్రైవేటు లిమిటెడ్ సంస్థ" కు అప్పగించినదని, ఈ సంస్థల నివేదికల ప్రకారం ప్రబుత్వ చర్యలవల్ల దేశంలో పంటల నష్టాల శాతం 2015 కన్నా 2022లో గణనీయంగా తగ్గినదని కేంద్ర మంత్రి తెలిపారు.

కసుకుర్తి మౌనిచంద్‌ది హత్యే

- ఒంగోలు రిమ్స్ వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన
- హత్య కేసుగా మార్చి హంతకులను అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్
- సింగరాయకొండ సీఐ రంగనాథ్‌తో బాధితుల వాగ్వాదం

విశాలాంధ్ర-ఒంగోలు : కసుకుర్తి మౌనిచంద్‌ది యాక్సిడెంట్ కాదని కుట్ర పూర్వకమైన హత్యనని దళిత నాయకులు నీలం నాగేంద్రం, చప్పిడి వెంగళరావు, చప్పిడి రవిశంకర్, దారా అంజయ్య లు ఆరోపించారు. గురువారం ఒంగోలు రిమ్స్ వద్ద హతుని బంధువులతో కలిసి ఆందోళన చేశారు. ఒంగోలు దగ్గరలోని వెంగముక్కలపాలెం రోడ్డులో కె బిట్రగుంటకు చెందిన భాస్కర్ రెడ్డి అను వైసీపీ నాయకుడు విల్లాల నిర్మాణం కోసం సైట్ డెవలప్మెంట్ జరుగుతుంది. ఈ సైట్‌లో సైట్ సూపర్వైజర్‌గా పని చేస్తున్న జరుగుమల్లి మండలం చింతల పాలెం గ్రామానికి చెందిన మౌనిచంద్ బుధవారం ఉదయం టంగుటూరు పక్కన కొండేపి రోడ్డులో శవమై తేలాడు మంగళవారం రాత్రి కలికివాయి బిట్రగుంటకు చెందిన కృష్ణారెడ్డి ఇంటి వద్ద రిసెప్షన్కు వెంగముక్కలపాలెం సైట్‌లో పనిచేసే సిబ్బంది సుమారు పదిమంది వెళ్లారు అక్కడనుండి తిరిగి ఇళ్లకు బయలుదేరారు. కానీ కసుకుర్తి మౌని చంద్ ఇంటికి చేరలేదు తల్లి విచారించగా హతుని మోటార్ సైకిల్ కొండేపి రోడ్డులో నీటి కుంట వద్ద ఉన్నది హతుని శవం రక్త గాయాలతో నీటి కుంటలో తేలుతుంది. టంగుటూరు పోలీసు వారు మౌని చంద్ మరణాన్ని అనుమానస్పద మృతిగా నమోదు చేశారు. శవాన్ని ఒంగోలు రిమ్స్‌కి పోస్టుమార్టంకి పంపించారు. గురువారం ఉదయం పోలీసులకు అనుకూలంగా ప్రమాదవశాత్తు మరణంగా శవ పంచనామా సింగరాయకొండ సిఐ రంగనాథ్ టంగుటూరు ఎస్సై ఖాదర్ బాషా రాయించారు. శవ పంచాయితీ రిపోర్టును పరిశీలించిన నీలం నాగేంద్రం శవ పంచనామాపై పోలీసులు మీరే సంతకాలు పెట్టుకోండి మేము వెళ్లిపోతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. హతుని ఒంటిపై ఉన్న రక్త గాయాలు శవ పరిస్థితి మోటార్ సైకిల్ స్టాండ్ వేసి ఉన్న పరిస్థితిని పరిశీలించామని మౌని చంద్‌ది కచ్చితంగా హత్య నని సింగరాయకొండ సిఐ రంగనాథ్‌తో మాట్లాడి శవ పంచానామాను నీలం మార్పించారు. అంతకుముందు మౌని చంద్ హత్యానని హత్య కేసుగా మార్చి హంతకు ముఠాను అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. అంతట సిఐ రంగనాథ్ పోస్టుమార్టం చేయించి రిపోర్టు మేరకు హత్య కేసుగా మారుస్తామని అనుమానితులు ఏడుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని దళిత నాయకులకు చెప్పారు. సిడిఆర్ ముద్దాయిల కాల్ డేటా రికార్డ్ హతుని కాల్ డేటా రికార్డు పరిశీలించి వెంటనే హంతకముఠాను అరెస్టు చేయాలని రోజు ఉపయోగించే ఆటోని కాకుండా మరొక ఆటోలో మౌనిచంద్ హంతకముట కలికివాయి బిట్రగుంట వెళ్లటాన్ని ఈ సందర్భంగా సింగరాయకొండ సిఐ రంగనాథ్కు గుర్తు చేశారు. దళితుల నిరసన మధ్య సింగరాయకొండ సిఐ హామీ మేరకు మౌనిచంద్ పోస్టుమార్టం పూరైయ్యింది. సింగరాయకొండ సిఐ రంగనాథ్ బాధితులకు హామీ ఇచ్చారు అనుమానితుల ఏడుగురు పేర్లను కూడా శవ పంచనామాలు నీలం రాయించాడు ఎస్పీ ఆదేశాల మేరకు మౌని చందు కేసులో దర్యాప్తు పూర్తిచేసి రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని సింగరాయకొండ సిఐ రంగనాథ్ బాధితులకు హామీ ఇచ్చారు.

పంటల పరిశీలన

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల కేంద్రంలోని పెద్దారవీడు గ్రామంలోని రైతు భరోసా కేంద్ర పరిధిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలను ఉద్యానవన అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరప, బొబ్బర్లు మినుము పంటలను తనిఖీ చేయడం జరిగిందని, ఎవరికైనా పంట నష్టం ఉన్నచో వారి యొక్క వివరాలను రైతు భరోసా కేంద్రంలో సమర్పించాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖపై ఏడీఏ సమీక్ష

విశాలాంధ్ర-అర్ధవీడు : మండల వ్యవసాయ శాఖ పై మార్కాపురం ఏడీఏ సిహెచ్ రమాదేవి సమీక్షించారు. మండలంలో ఆమె గురువారం పర్యటించారు. ముందుగా కందుకూరు గ్రామాల్లో మొక్క జొన్న పైరును పరిశీలించారు. ఖరీఫ్ సీజన్లో ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఇందు కోసం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సిబందితో సమీక్ష నిర్వహించారు. ఎరువుల, విత్తన పంపిణీ రికార్డుల నిర్వహణపైనా తెగుళ్ల నియంత్రణ పై సలహాలు సూచనలు ఇచ్చారు. నలభై శాతం సబ్సిడీతో డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు రైతులకు తెలియ జేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఏఓ ఎస్కె మహ్మద్ సిబంది పాల్గొన్నారు.

కాలేవారి వివాహ వేడుకల్లో అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని కాలే శంకర్ కుమార్తె వివాహానికి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అన్నా రాంబాబు వెంట మాజీ జెడ్పిటిసి సయ్యద్ జాకీర్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, నెమలిదిన్నె చెన్నారెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసులు,కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, రవి, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్స్ కాలే వెంకటేశ్వర్లు, సాంబశివారెడ్డి కంభం పంచాయతీ వార్డు మెంబర్లు మరియు కాలే శివాజీ, వైసీపీ నాయకులు కార్యకర్తలు ఈ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

వరిలో ఉల్లికోడు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : వరిలో ఉల్లికోడు తెగులు నివారణకు తగిన చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని విఠలాపురం, రమణాలవారిపాలెం గ్రామాలలో గురువారం ఆయన క్షేత్ర పర్యటనలో భాగంగా వరి నారుమడులను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లికోడు తెగులు నారుమడి దశ నుండే ప్రారంభమవుతుందని దీనిని గుర్తించి తగిన నివారణ చర్యలను చేపట్టాలని ఆయన తెలిపారు. వరిలో ఉల్లికాడ లాగా పిలకలు పెరుగుతూ పంటను ఎండిపోయే విధంగా చేస్తుందని దీనిని గమనించాలని ఆయన సూచించారు. నారుమడి సమయంలో ఒక సెంటు నారుమడి విస్తీర్ణంలో 160 గ్రాముల కార్ట్ ఫ్యూరాన్ మూడు కేజీల గుళికలతో కలిపి నారుమూడిలో చల్లాలని ఆయన తెలిపారు. నాటిన 10 నుండి 15 రోజుల తర్వాత పిలకలు వచ్చే దశలో ఎకరాకు 10 కిలోలు గుళికలు వేయాలని ఆయన కోరారు. దీనికి బదులుగా బెల్ట్ ఎక్స్పర్ట్ మందును 1.5 మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే ఈ తెగులును నివారించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

బుడ్డా శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నంద్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు, మరియు శ్రీశైలం బీజేపీ ఇంచార్జ్ బుడ్డా శ్రీకాంత్ రెడ్డిని గురువారం మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక శివసదనంలో దోర్నాల బిజెపి పార్టీ మండల కన్వీనర్ సూరవరం గండి వీరారెడ్డి, బొచ్చు మల్లారెడ్డి, మరియు సయ్యద్ ఖాసిం పీరాలు అతనికి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువలతో సన్మానించారు. పెద్దారవీడు వెళుతూ మార్గమధ్యలో దోర్నాల్లో అతన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామ సచివాలయాల్లో పనిచేసే పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి పేర్కొన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.

ఫాగింగ్ మిషన్‌పై అవగాహన

గ్రామలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్లు అందుబాటులో ఉంచినట్లు ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి తెలిపారు. ఆ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగులకు అడ్వాన్స్ ఫాగింగ్ మిషన్‌పై అవగాహన కల్పించారు. దోమలను నివారించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీ డీవో వేణకుమారి, పంచాయతీ సెక్రెటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన తాటిపర్తి

విశాలాంధ్ర - శింగరాయకొండ : ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కొండెపి నియోజకవర్గ సీనియర్ నేత తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం తాడేపల్లిలోని ఆయన కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యార్థులందరికీ ట్యాబ్‌లను పంపిణీ చేయడంలో ప్రభుత్వం చొరవ చూపిన సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొండెపి నియోజకవర్గ రాజకీయాంశాలను సజ్జలతో కొద్దిసేపు చర్చించారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం

మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే ఆంధ్ర రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే రాష్ట్రంలోఅరాచకాలు, దందాలు, దౌర్జన్యాలతో రోజురోజుకు పెట్రేగి పోయి రావణకాష్టంలా మారుతుందని మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాగసముద్రం, కొండారెడ్డిపల్లి, లక్ష్మక్క పల్లి, గంట్లోపల్లి గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని టిడిపి నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించకుండా కేవలం కక్షలు కార్పన్యాలతో, కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు చేయడం తప్ప మంచిప్రజా పరిపాలన చేయడం లేదని ఎద్దేవా చేశాడు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరి ముఖంలో చిరునవ్వు లేదని, ఉపాధి దొరకక ఇతర ప్రాంతాలకు వలసల బాట పడుతున్నారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపో యా యని,మార్కాపురం జిల్లా చేసి, వెలుగొండ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా అభివృద్ధి చెంది ఉండేవారని ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పశ్చిమ ప్రాంత ప్రజలపై పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారన్నారు. రాష్ట్రం ఏ ప్రభుత్వ హయాంలో బాగుపడిందో ఒకసారి కుటుంబ సమేతంగా ఆలోచించాలని కోరారు. ప్రస్తుత పాలన లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాంప్లేట్లను ఇంటింటికి పంచారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి, తెలుగుదేశం ప్రభుత్వాని కి పట్టం కట్టాలని కోరారు. తెలుగుదేశం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు కుందురు కాశిరెడ్డి, సాధం వీరయ్య యాదవ్, శ్రీనివాసులు, నంబుల తిరుపతయ్యయాదవ్, నంబుల లక్ష్మయ్యయాదవ్, మేకల కాశిరెడ్డి, మేకలచ్చిరెడ్డి, నాలి బాలయ్య యాదవ్, మండల టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య

ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుర్ర

విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : వైసిపి హయాంలో ప్రభుత్వం పాఠశాలలోని పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. కనిగిరి ప్రభుత్వ హైస్కూల్లో ఎంఈఓ ప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బైజుస్ కంటెంట్ లోడ్ చేయబడిన ఈ ట్యాబ్ విధానంతో ప్రతి విద్యార్థి సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా విధానంలో విప్లవత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, ఎయిడేడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఆంగ్ల మధ్యమంలో సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ చేస్తూ పాఠశాల తరగతి గదిలోనే కాకుండా 24 గంటలపాటు ట్యాబ్ ద్వారా సబ్జెక్టుపై గ్రిప్ పెంచుకొనే విధంగా కేవలం ధనవంతుల పిల్లలకి అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని ప్రతి పేద పిల్లవాడికి వారి బావి భవిష్యత్తు బంగారు బాటలు వేస్తూ జగనన్న ఈ కానుకను అందజేశారు అన్నారు. కావున ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని చదివి సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉన్నత శిఖరాలు అధిరోహించి జగన్ మామయ్య కోరిక నెరవేర్చాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయల విలువగల 3200 ట్యాబ్‌లు విద్యార్థిని విద్యార్థులకు మంజూరు చేశారని అన్నారు. అక్కడ ఉన్న విద్యార్థులు థాంక్స్ జగన్ మామయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సానికొమ్ము రంగ నాయకుల రెడ్డి, చైర్మన్ అబ్దుల్ గఫూర్, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావ్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కంటు గురవయ్య, షేక్ రసూల్, భారతి, నాగూర్ బి, రహిమాన్, జానీ, శ్రీరామ్ సతీష్, శ్రీహరి రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకుడు వెంకటరెడ్డి మాట్లాడారు.

సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-చీరాల : చీరాల నడిబొడ్డున ఉన్న సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుష్పరాజు అధ్యక్షత వహించగా పాస్టర్లు రెవరెండ్ కెరీ, దేవదాసు వాక్య పరిచర్య అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల ఇన్నర్ విల్ క్లబ్ ప్రెసిడెంట్ సుభాషిని, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ కన్నా భూ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్నర్ విల్ క్లబ్ ప్రెసిడెంట్ సుభాషిని మాట్లాడుతూ పరమ పవిత్రుడైన దైవ కుమారుడు మానవుల పాపాలను తీసివేయడానికి భూమిపైకి అరుదించిన మహోన్నతమైన జననమే క్రిస్మస్ పర్వదినం అని తెలిపారు. కన్నా భూ శంకర్ మాట్లాడుతూ నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించటం, మనకి ఉన్న దానిలోనే ఇతరులకు సాయం చేయటం, క్రీస్తును పోలి నడుచుకోవడమే మన జీవితాలలో నిజమైన క్రిస్మస్ అని వారు అన్నారు. ఎఫ్ జె సి ప్రిన్సిపల్ పుష్పరాజు మాట్లాడుతూ ఆనాడు ఏసుక్రీస్తు జన్మించిన సమయంలో గొల్లలు బంగారు, సాంబ్రాణి, బోళమును తెచ్చి ఆయనను ఆరాధించారని కానీ నేడు మనం మన పూర? ఆత్మతోను, సత్యంతోను ఆయన ఆరాధించిన నాడే మన జీవితాలకు నిజమైన క్రిస్మస్ పర్వదినం అని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ క్రిస్మస్ గ్రీటింగ్స్ అందించారు. అనంతరం క్యాండిల్ సర్వీస్ నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. చివరిగా అతిధులు కళాశాల బోధన మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు ప్రేమపూర్వకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రీస్తు సూక్తులు పాటించి సంతోషంగా జీవించాలి

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : ఏసుక్రీస్తు బోధనలు సూక్తులు పాటించి ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని బాపట్ల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు కోన రఘుపతి క్రిస్మస్ కేకును కోసి అధికారులకు తినిపించారు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమని రఘుపతి అన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తదుపరి క్రిస్మస్ పండుగను తొలిసారిగా ప్రభుత్వమే కలెక్టరేట్‌లో జరుపడం అభినందనీయమన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే యేసుక్రీస్తు సూక్తితో ఆచరించాలన్నారు. ఎదుటివారిని క్షమించే గుణం దైవ స్వభావమని చెప్పారు. ఆచారాలు, కులకట్టుబాట్లలో ఇరుక్కుని ఉండరాదని, మనిషిని మనిషిగా గౌరవించే తత్వం ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. ఆరోగ్యం, సంతోషం, సంతృప్తితో మెలగాలని ఆయన సూచించారు. పాస్టర్ల ప్రార్ధనలే నాకు బలాన్ని ఇస్తున్నాయన్నారు. తనను తాను తగ్గించుకునే వాడే హెచ్చింపబడతాడనే యేసుక్రీస్తు సూక్తి నా జీవితంలో రుజువయ్యిందన్నారు. ఏసుక్రీస్తు పుట్టుకతోనే కాలాన్ని క్రీస్తుపూర్వం, క్రీస్తు శకంగా విభజించారని జిల్లా రెవెన్యూ అధికారిణి కె.లక్ష్మీ శివ జ్యోతి తెలిపారు. క్రీస్తు పుట్టుకతో ప్రజలలో సంతోషం వచ్చిందన్నారు. ప్రపంచమంతా జరుపుకునే క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల తొలిసారిగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమశాఖ అధికారిణి పి.ఝాన్సీరాణి తెలిపారు. అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, బాపట్ల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాబాన్‌రాజు, కర్లపాలెం పాస్టర్ల అసోసియేషన్ నాయకులు రమేష్, డాక్టర్ ఏ డానియల్ సాల్మన్, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

హాకీ అండర్ 14, 17 బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రకాశం జిల్లా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలం లోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హాకీ అండర్ 14, 17 బాలబాలికల జిల్లా జట్లను గురువారం ఎంపిక చేశారు. అండర్ 14 బాలికల జట్టులో టి నందిని, టి సాయి, శ్రీవాణి, టీ కావ్య, ఏ సుహర్షిత, ఎస్‌కే ఆయేషా, టీ శృతి, ఏ లోహిత, మైనంపాడు విద్యార్థులు కాగా కె.అసిన్య (మంగమూరు) కీర్తి (చీమకుర్తి) ఎస్డి అక్షా, సాయి, జశ్విత, పి నౌరిన్, టీ లోహిత (కనిగిరి) ఓ మాన్య సాయి, వి ఇందుమతి, కే సుధారాణి, ఎంఎంవి పాలెం ఎంపికయ్యారు. బాలుర జట్టులో జి ఆదిత్య, డి అశోక్, టి రామ్ చరణ్, జి కైలాష్ కుమార్, కె చరణ్ కుమార్, ఏ వెంకట హర్ష, టీ చందు, బి గౌతమ్ శంకర్ (మైనంపాడు) కాగా. ఏం షాలెంరాజు (ఎన్నూరు)టి రుద్రతేజ ఎం సాయి దీపక్, ఆర్ రవితేజ (చీమకుర్తి)ఎన్ బాలు (కనిగిరి) పవన్ కుమార్ (వెలుగొండ) అశోక్ కార్తీక్ (తాడివారిపల్లె)కార్తీక్ గోనుగుంట ఎంపికయ్యారు. అండర్ 17 బాలికల విభాగంలో పూజిత, గీతాసాయి, వైష్ణవి, భవ్య శ్రీ, ఆంజనాదేవి, కమురున్, నాగవేణి, శ్రీలక్ష్మి, వైష్ణవి, అనిత(మైనంపాడు) కాగా కావేరి లతిక తిరుమల (కనిగిరి) నాగశివఅపర్ణ (చీమకుర్తి) నందిని గురుశాంతి (తాడివారిపల్లె)కు చెందినవారు. బాలుర విభాగంలో విజయరాజు, మల్లికార్జున, ప్రేమ్‌కుమార్, రోహిత్, బాలాజీ కామిన్, రూపస్, యువరాజు (మైనంపాడు)కాగా శివ సాయిచరణ్ శివమణి వెంకటదుర్గాసాయి (గోనుగుంట) గణేష్ అమేష్ బాలచంద్ర(చీమకుర్తి) వెంకట రవీంద్ర నరేంద్ర (తాడి వారి పల్లి) మురళి(వెన్నూరు) వినయ్ కుమార్ (వెలుగొండ)జావిద్ భాష కందుకూరు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సీహెచ్ సుబ్బారావు తెలిపారు. ఎంపికలో పిఈటీ రవికుమార్ పిడి కె వనజ, రాజశేఖర్, చంద్రశేఖర్ పి రవి, మాధవిలత, మణికుమార్, శ్రీదేవి, మల్లిక పర్యవేక్షించారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారని, ఈ సందర్భంగా పలువురు ప్రవేటు గణిత శాస్త్ర అధ్యాపకులని సత్కరించటం అభినందనీయమని జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వేంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల వేదిక, అసోసియేషన్ ఆఫ్ ప్రవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవన్లో గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమ సందర్భంగా నిర్వహించిన సభకు కంప్యూటర్స్ లెక్చరర్ కారుమంచి హరిబాబు స్వాగతం పలుకగా సభకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టి.గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడమేకాకుండా 125వ జయంతి సందర్భంగా 2012ను జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించిందని అన్నారు. సీనియర్ మేథమేటిక్స్ లెక్చరర్లు రావూరి జోసఫ్, కోవూరి శ్రీనివాసరావు, దాడి ఆంజనేయులు, వేమూరి రామకృష్ణ, ఒంగోలు పీజీ కేంద్రం సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్ కృష్ణ, డాక్టర్ ఎన్ఎస్ఎల్వి నరసింహారావు, అరవింద్ కుమార్ తదితరులని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఏ బ్రహ్మయ్య, జాన్ శామ్యూల్, సాల్మన్ నలగట్ల, గోపికృష్ణారెడ్డి, మహేశ్వరా చారి, ఫిజిక్స్ లెక్చరర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదట శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జేసీ శ్రీనివాసులుకు జాయింట్ సెక్రటరీ హోదా

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా సంయుక్త కలెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాసులుకు జాయింట్ సెక్రటరీ హోదా కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే జేసీ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలెక్టర్ శ్రీమతి కె.విజయ కృష్ణన్ కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. అనంతరం జేసీకి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో అధికలోడు కారణంగా వ్యవసాయ ఉత్పత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను అధిగ మించేందుకు నూతన సబ్ స్టేషన్‌లు మంజూరు చేయించాలని ఎంపీపీ దంపతులు సుంకర సునీత బ్రహ్మానందరెడ్డిలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కోరారు. ఈ నెల 20న దర్శికి వచ్చిన సందర్భంగా ముఖ్య మంత్రిని కలిసి ఉలగల్లు, వేముల రెవెన్యూ గ్రామాల పరిధిలో నూతన సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.

రాష్ట్రాన్ని అమ్మేందుకు వెనుకాడరు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ రాష్ట్రాన్ని నమ్మేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు వారి అధినేత సిద్ధంగా ఉన్నారని టిడిపి తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెలిగండ్లలో తెలుగుదేశం అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రాకుంటే రాష్ట్రానమ్మేందుకు కూడా వైఎస్ఆర్ పార్టీ వెనుకాడదని అన్నారు. రాష్ట్రం మరోసారి సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకొని మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యే అయినట్లయితే రాష్ట్రం నియోజకవర్గం రెండు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు కె కృష్ణారావ్, బీసీ సెల్ అధ్యక్షులు కె మౌలాలి, మోటాటి సుబ్బారెడ్డి, దారెడ్డి సుబ్బారెడ్డి, సలోమాన్ రాజు, చిన్ని, మాల్యాద్రి, సుబ్రహ్మణ్యం, చిట్టీ నరసింహారావ్, యువత అధ్యక్షులు కె భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు బాలకోటయ్య, రైతు అధ్యక్షులు కాశయ్య, ఆవుల మాలకొండారెడ్డి, కె చంద్ర శేఖర్‌రెడ్డి, మనోహర్, నాగరాజు, పందెం రవి, నంబూరి బద్రి, పంతగాని నారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిపాలెంలో వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని రేగుమానుపల్లి పంచాయతీలో గల మర్రిపాలెం బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 16 కుటుంబాల వారు మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి సమక్షంలో గురువారం వైసీపీ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు

విశాలాంధ్ర-కంభం : కంభం వాసవి విద్యానికేతన్ నందు గణిత దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు వారి ప్రతిభను వారి ప్రతిభను కనబరిచే విధంగా గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కంభం పట్టణ ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు వాసవి విద్యాసంస్థల అధినేత గోళ్ళ రత్నం పాఠశాల కరస్పాండెంట్ కల్పనా విద్యార్థినీ విద్యార్థులు చేసిన ప్రాజెక్టు పనులను తిలకించి వారి ప్రతిభను అభినందించారు. ఈ వేడుకలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాము పాఠశాల ప్రిన్సిపాల్ శివచంద్ర గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మక్బూల్ హుస్సేన్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా మక్బూల్ హుస్సేన్ మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుంచే గణితం పైన అపార జ్ఞానం సంపాదించి తద్వారా అనేక గణిత సిద్ధాంతాలను ప్రతిపాదించి భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి శ్రీ శ్రీనివాస రామానుజన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా రూపుదిద్దుకోవాలన్నారు. ఈ సందర్భంగా గణితంలో డాక్టరేట్ సాధించిన పెద్ద దోర్నాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ మక్బూల్ హుస్సేన్‌ని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి షేక్షావలి, కళాశాల అధ్యాపకులు చిట్యాల రమణారెడ్డి, ఏనుగుల రవికుమార్, వి హార్లీ జయరాజ్, సిహెచ్ కృష్ణారెడ్డి, బి ఎల్లారావు, పి రాజేష్, బందారు నరసింహారాజు, అధ్యాపకురాలు రోహిణి, కే రాజేశ్వరి, ఎన్‌వి నాగలక్ష్మి, ఏ లక్ష్మీ ప్రసన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.